

# నింగిలోకి ‘నాటీ బాయ్’

**జీఎస్ఎల్వీ - ఎఫ్14 సక్సెస్**

భూకక్ష్యలోకి ఇన్‌శాట్-3 డీఎస్

వాతావరణ అంచనా వ్యవస్థ మెరుగునకు ఉపగ్రహం దోహదం

› 5

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



పీచుమిఠాయితో క్యాన్సర్!

రోడమైన్-బి రసాయనమే కారణం

అమ్మకాలపై తమిళనాడు నిషేధం

› 5 పుదుచ్చేరిలోనూ బ్యాన్


ఆదివారం SUNDAY 18.2.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 254 ‖ వెల (Price) రూ.8.00 | నవమి

ఆదివారం, సూర్యోదయం: 6-41, సూర్యాస్తమయం: 6-19. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు మాఘ మాసం శుక్ల పక్షం తిథి: నవమి ఉదయం 8-16 వరకు, తదుపరి దశమి. నక్షత్రం: రోహిణి ఉదయం 9-22 వరకు, తదుపరి మృగశిర. వర్జ్యం: పగలు 3-16 నుంచి సాయంత్రం 4-56 వరకు. రాహుకాలం: సాయంత్రం 4-50 నుంచి సాయంత్రం 6-17 వరకు. దుర్ముహూర్తం: సాయంత్రం 4-45 నుంచి సాయంత్రం 5-31 వరకు. అమృతకాలం: రాత్రి 1-19 నుంచి రాత్రి 2-59 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## కాంగ్రెస్‌కు..

“ టైం ఇస్తే అందరికీ జవాబిస్తా

*నేను శ్వేతపత్రంపై మాట్లాడుతుంటే వెంకన్న లేచి ఎస్ఎల్బీసీపై అడుగుతున్నరు.. కృష్ణారావు లేచి కేఆర్ఎంబీపై ప్రశ్నిస్తున్నరు, భట్టన్న లేచి రాజీవ్‌సాగర్‌పై, ఇలా నేను ఈ అన్నకు సమాధానం చెప్పాలా, ఆ అన్నకు చెప్పాలా? శ్వేతపత్రంపై మాట్లాడాలా.. ఏం చేయాలె? నాకు సమయం ఇవ్వండి.. ప్రతి ఒక్కరికి సమాధానం చెప్తా. రాత్రి 12 అయినా సరే అందరికీ సమాధానం చెప్పే సత్తా నాకున్నది. టైం ఇవ్వండి.* -హరీశ్‌రావు

# వైట్ వాష్

## శ్వేతపత్రంపై తూర్పారబట్టిన హరీశ్‌రావు

## నిండు సభలో నీళ్లు నమిలిన మంత్రులు



- చేతగాక ప్రాజెక్టులను మధ్యలోనే వదిలేసిన కాంగ్రెస్
- జలయజ్ఞంలో 35 పనులు ప్రారంభించిన హస్తం పార్టీ
- పదేండ్లలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదు
- నీళ్లు దొరకని చోట తమ్మిడిహెట్టికి కాంగ్రెస్ ప్రతిపాదన
- కేంద్రంలో అధికారంలో ఉండీ ఒక్క అనుమతి తేలేదు
- కనీసం మహారాష్ట్రతో అంతర్రాష్ట్ర ఒప్పందం చేసుకోలే
- సీడబ్ల్యూసీ సూచన మేరకే ప్రాణహిత-చేవెళ్ల రీడిజైనింగ్
- కాళేశ్వరం ఆయకట్టుపై ప్రభుత్వం తప్పుడు లెక్కలు
- బీఆర్ఎస్ హయాంలోనే సాగునీటి రంగానికి దశ..దిశ
- పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి, కొత్త ప్రాజెక్టులు కట్టాం
- అసెంబ్లీలో ‘శ్వేతపత్రం’పై చర్చలో హరీశ్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. నాడు జలయజ్ఞం కింద 35 పనులు ప్రతిపాదించి, పదేండ్లలో ఒక్కటి కూడా పూర్తి చేయని చేతగాని పాలన నడిచిందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ సాగునీటి రంగానికి కేసీఆర్ ప్రభుత్వం దశ..దిశ చూపిందని పేర్కొన్నారు. శనివారం అసెంబ్లీలో ‘తెలంగాణ సాగునీటి రంగం-శ్వేతపత్రం’పై జరిగిన చర్చలో హరీశ్‌రావు మాట్లాడారు. వైట్‌పేపర్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వమే వైట్‌వాష్ అయ్యిందని ఎద్దేవాచేశారు. సాగునీటి రంగంపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినప్పుడు.. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్‌కు కూడా పీపీటీ ప్రదర్శించే అవకాశం ఇస్తే ప్రజలకు వాస్తవాలు వివరించే అవకాశం ఉండేదని అన్నారు. ఆ అవకాశం లేకపోవడంతో ప్రభుత్వ వాదన మాత్రమే ప్రజల్లోకి వెళ్తుందని, తమ వాదన వెళ్లకపోవడం బాధాకరమని ఆవేదన › 2వ పేజీలో

### నిరూపిస్తే రాజీనామాకు రెడీ

‘ఎస్సారెస్పీలో అంతర్భాగంగా నిర్మించిన మిడ్ మానేరు ఉమ్మడి రాష్ట్రంలోనే పూర్తయ్యింది. నీళ్లను గత ప్రభుత్వం ఇచ్చినట్టు ప్రచారం చేస్తున్నది’.

-శాసనసభలో ఉత్తమ్ వ్యాఖ్యలు..

“ ‘ఇది పూర్తిగా అవాస్తవం. నేను ఇరిగేషన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టేనాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. 2014 వరకు అయిన పనుల విలువ కేవలం రూ. 106 కోట్లు మాత్రమే. మేం వచ్చాక ఈ ప్రాజెక్ట్ కోసం రూ.775 కోట్లు ఖర్చు చేశాం. మూడేండ్ల తర్వాత ఈ ప్రాజెక్టును పూర్తిచేశాం. ఇంత పచ్చిగా, సత్యదూరమైన విషయాలను మాట్లాడటం దురదృష్టకరం. మిడ్ మానేరు ప్రాజెక్ట్ సమైక్య రాష్ట్రంలో పూర్తయినట్టు నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా. మళ్లీ అసెంబ్లీలో అడుగుపెట్ట’ అని హరీశ్‌రావు సవాల్ విసిరారు.

### కాళేశ్వరంలో నీళ్లు నింపే ప్రసక్తే లేదు

- ఎన్డీఎస్ఏ రిపోర్ట్ ఇచ్చేవరకు ఇదే విధానం › 3
- కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం తప్పుడు నిర్ణయం
- ప్రాణహిత చేవెళ్లగానే ముందుకెళ్తే బాగుండేది: ఉత్తమ్



### ● ఘనంగా కేసీఆర్ బర్త్ డే



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 70వ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ భవన్‌లో 70 కిలోల భారీ కేక్‌ను రాజ్యసభ సభ్యుడు కే కేశవరావు, మేయర్ విజయలక్ష్మి, మాజీ మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కట్ చేశారు. అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వెళ్లండి.. స్టే తెచ్చుకోండి!

## స్కూల్ పీడీ అభ్యర్థులకు మంత్రి ఉచిత సలహా

- రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను ఎక్కడా పాటించలేదు
- ఏపీకి చెందిన నాన్‌లోకల్ అభ్యర్థులకు పోస్టింగ్
- జోనల్‌ను మల్టీజోనల్‌గా మార్చేసి అన్యాయం
- గురుకుల పీడీ పోస్టుల అభ్యర్థుల ఆందోళన
- నోరుమెదపని ట్రిబ్.. ముఖంచాటేసిన మంత్రి
- కోర్టుకు వెళ్లేందుకు సిద్ధమైన పీడీ అభ్యర్థులు
- ఇప్పటికే పెండింగ్‌లో 2017నాటి నోటిఫికేషన్
- నాడు ధర్నాకు ఎగదోసి.. నేడు పట్టని పెద్దలు

హైదరాబాద్, ఫిబ్రవరి 17 (నమస్తే తెలంగాణ): సాధారణంగా మనకు ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తాం. వారు పట్టించుకోకపోతే ఆ శాఖ మంత్రికి కలిసి విన్నవిస్తాం. ఆ మంత్రివర్యులు కూడా పట్టించుకోకుండా ‘వెళ్లండి.. కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోండి’ అంటూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తే.. ఇంకేం చేస్తాం.. న్యాయం కోసం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం.. ఇప్పుడు సరిగ్గా గురుకుల స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల అభ్యర్థులు › 8వ పేజీలో



### రామభద్రాచార్య, గుల్జార్‌కు జ్ఞానపీఠ్

2023 ఏడాదికి రెండు భాషలకు చెందిన ప్రముఖ రచయితలకు పురస్కారం › 5

బహుభాషావేత్త జగద్గురు రామభద్రాచార్య

ఉర్దూ కవిగా సాహిత్యంలో గుల్జార్ తనదైన ముద్ర



### కాంగ్రెస్‌కు షాక్!

బీజేపీలోకి కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్

హస్తం వీడి కుమారుడితో కలిసి ఢిల్లీకి పయనం

› 5

### టెక్నీషియన్ పోస్టులు 9,000

రైల్వేబోర్డు ప్రకటన విడుదల

మార్చి 9 నుంచి ఏప్రిల్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ

› 7



### 100 డిగ్రీ కాలేజీల్లో ‘స్కిల్’ కోర్సులు

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం

విద్యాశాఖ కీలక నిర్ణయం

› 8








